నిబంధనలను తుంగలో తొక్కిన నారాయణ

బడ్లగూడలో నారాయణ అనుమతులు లేవి ?

స్టేట్ సిలబస్ ఓపి అనుమతుల పొంది సిబిఎస్ఈ క్లాస్ లు నిర్వహణ

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నారాయణ
- లక్షల్లో ఫీజులు.... యథేచ్ఛగా విద్యా వ్యాపారం
- జిల్లా విద్యాధికారుల అండదండలతో ఇష్టానుసారం
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సందర్భంలో చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్
- డోంట్ కేర్ అంటున్న డిప్యూటీ ఈవో,డిప్యూటీ ఐఓఎస్ అధికారులు
- విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైనా...! నారాయణ పై చర్యలు ఉండునా ?
- నారాయణ విద్యాసంస్థపై వరుస కథనాలు

> హైదరాబాద్ జిల్లాలో జోరుగా విద్యా వ్యాపారం సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా కార్పొరేట్ పాఠశాలలు,పలు రకాల తోకల పేర్లతో విద్యార్థులను,వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమంగా ఫీజులను వసూలు చేసి వారి రక్తపు మాంసాలతో వ్యాపారం చేస్తున్నారు. లాభార్జనే ధ్యేయంగా పని చేస్తూ,అధికారులకు కాసుల వర్షం కురిపిస్తూ వారి ఇష్టానుసారంగా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి.

హైదరాబాద్, తెలంగాణ చౌరస్తా:

హైదరాబాద్ జిల్లాలోని బండ్లగూడ మండలంలో ఫలక్‌నుమా ప్రాంతంలో నారాయణ స్కూల్ స్టేట్ సిలబస్ ఓపి అనుమతులు ఉండి సీబీఎస్సీ కర్కులం అంటూ రెండేళ్లుగా గట్టు చప్పుడు కాకుండా స్కూల్ నిర్వహిస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల చేతుల్లో విద్యార్థుల జీవితాలు ఆగమవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు.జిల్లా విద్యాశాఖ అధికారులు,కానీ మండల అధికారులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.కాసులకు కక్కుర్తి పడి నియమాలు ఉల్లంఘిస్తూ తమ యొక్క గొప్పలు చెప్పుకొని వ్యాపారం చేసుకుంటున్నారు.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ డ్రెస్సులు,బుక్స్ లు,ఇతరత్రా ఫీజులు అంటూ వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదు.ఇట్టి విషయం పట్ల బండ్లగూడ మండల డిప్యూటీ ఐఓఎస్ అధికారిని సంప్రదించగా పిపి టు టెన్త్ వరకు ఓపి అనుమతులు ఉన్నాయని కానీ ఇ టీఆర్ కాపీ అనుమతులు ఇంకా రాలేదని సిబిఎస్సి అనుమతులు ఈ యొక్క యాజమాన్యానికి లేదని తెలియజేశారు.ఇదిలా ఉండగా బండ్లగూడ మండలంలో విద్యాశాఖ అధికారులు తీరే వేరు. ప్రైవేట్ పాఠశాలలు అనుమతులు తుంగలో తొక్కుతూ విద్యార్థుల జీవితాలతో విద్యా వ్యాపారం చేస్తున్నారు.ఇట్టి పాఠశాలల పై,అధికారుల పై కలెక్టర్ కి ప్రజావాణిలో, జిల్లా డీఈవో ఫిర్యాదులు చేసిన సందర్భంలో అనుమతులు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని అధికారులకు సీజింగ్ ఆర్డర్ నోటీసు కాపీలు ఇవ్వడం జరిగింది. అయినను
ఐ డోంట్ కేర్ అంటూ డిప్యూటీ ఈవో గాని,డిప్యూటీ ఐఓఎస్ అధికారులు ఆర్డర్ కాపిలను పట్టించుకోకుండా ప్రైవేట్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్నారు .ఈ క్రమంలో అధికారుల పై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.నారాయణ బాగోతం,సదరు అధికారుల పై చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు చేపట్టాలని తెలంగాణ చౌరస్తా పత్రికా ద్వారా జిల్లా కలెక్టర్, డీఈవో లకు విద్యార్థుల తల్లిదండ్రులు తోపాటు పలువురు విజ్ఞప్తులు చేస్తున్నారు.

ఫీజు చెల్లింపు తేదీని పెంచాలని విసికి వినతి

కె.యూ క్యాంపస్, తెలంగాణ చౌరస్తా:

పరిశోధక విద్యార్థుల రెన్యువల్ ఫీజు చెల్లింపు తేదీని పొడగించాలని కోరుతూ విసి కే .ప్రతాపరెడ్డికి రీసెర్చ్ స్కాలర్స్ నేతలు వినతిపత్రం అందజేశారు.రెన్యువల్ ఫీజును తగ్గించాలని ఇప్పటికే చాలాసార్లు విన్నవించిన దాని పై ఇంకా ఎలాంటి స్పష్టత తీసుకోకపోవడంతో పరిశోధక విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని, ఫీజును తగ్గిస్తామని హామీ ఇస్తున్నప్పటికీ దానిని మాత్రం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, ఈసీ సమావేశం నిర్వహించి వెంటనే ఫీజు తగ్గింపు పై నిర్ణయం తీసుకోవాలని, రెన్యువల్ ఫీజు చెల్లింపు గడువును పెంచాలని వినతి పత్రంలో కోరారు.వీసిని కలిసిన వారిలో రీసెర్చ్ స్కాలర్స్ నేతలు డి.తిరుపతి, రేగుల నరేష్, పోతర్ల మహేష్ లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్

మద్దూర్, తెలంగాణ చౌరస్తా:

మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలో గల రెనివట్లలో iHC (ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్) క్యాంపు శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా అన్నీ రక్త పరీక్షలు మరియు మొబైల్ ఛాతీ ఎక్స్ రే ద్వారా పరీక్ష చేసి,వ్యాధులు సోకిన వారికి చికిత్స చేయడం జరిగింది.ఈ శిబిరంలో డా.సత్యప్రకాష్ రెడ్డి ఎంబిబిఎస్, డా.శ్రీలత ఎం ఎల్ హెచ్ పి,డా.విజయ్,డా.వెంకటేష్,మౌనిక,శ్రీధర్ ఎస్ టి ఎల్ ఎస్,కృష్ణవేణి ఎస్ టి ఎస్,ని ర్మీల ల్యాబ్ టెక్నీషియన్, భీమమ్మ సబ్ ఆర్డినేట్, ఆశాలు, ఆయాలు, వైఆర్జి కేర్ సంస్థ జోనల్ వన్ సూపర్వైజర్ కృష్ణ,వైఆర్జికేర్ సంస్థ లింక్ వర్కర్లు బాల్ రాజు,ఎన్జీవో సిబ్బంది మరియు ANM లు ప్రేమమ్మ, అనసూయ,అంబిక,గోవిందమ్మ,సావిత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపుగా 150 మందికి పరీక్షలు నిర్వహించారు.అందరికీ తగిన వైద్యం చేయడం జరిగింది అని సూపర్వైజర్ హన్మంతు ఎంపిహెచ్ ఓ తెలిపారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- ఆగస్టు 7న ఎన్నికకు నోటిఫికేషన్
- ఆగస్టు 21న నామినేషన్ల స్వీకరణకు
- సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్

తెలంగాణ చౌరస్తా: నేషనల్ బ్యూరో:

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేస్తూ.. కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ ఉండనున్నట్లు తెలిపింది. ఆగస్టు 7వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ కానున్నట్లు స్పష్టం చేసింది. నామినేషన్ల స్వీకరణకు ఆగస్టు 21వ తేదీని ఎన్నికల సంఘం ఖరారు చేసింది. స్వీకరించిన నామినేషన్ల పరిశీలన 22వ తేదీన జరుగుతుంది. ఆగస్టు 25వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చని పేర్కొంది. సెప్టెంబర్ 9వ తేదీన ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నిక జరగనుంది. జులై 22న జగదీప్ ధన్కర్ అనూహ్యంగా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆయన ఆరోగ్య కారణాల తన పదవికి రాజీనామ చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామను అందించిన విషయం తెలిసిందే.

ప్రైవేట్ ఆర్టీసీల బస్సులు నిలిపివేత

- విద్యార్థులు,ప్రయాణికులు బస్టాండ్ లలో,రోడ్లమీద వెయిటింగ్

నారాయణపేట,తెలంగాణ చౌరస్తా

: నారాయణపేట జిల్లాలో ప్రైవేట్ ఆర్టీసీ బస్సులను నిలిపివేయడంతో విద్యార్థులు,ప్రజలు బస్సుల కోసం రోడ్లమీద బస్టాండ్ లో వేచి ఉండటం జరిగింది.ఈ సందర్భంగా cpi(ml) మాస్ లైన్ నారాయణపేట టౌన్ కార్యదర్శి కెంచి నారాయణ,టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహా,పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ఆర్టీసి బస్సులు నిలుపుకోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు రోడ్లపైన నించున్నారని అన్నారు కాబట్టి వెంటనే ఆర్టీసి బస్సులు నడిపించాలని వారు డిమాండ్ చేశారు.లేకపోతే డిపో గేట్ కి తాళాలు వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో CPI(ML) మాస్ లైన్ నాయకులు సలీం,సచిన్, సాయి లతో పాటు మిగతా నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణపై ప్రజాభిప్రాయం

మద్దూర్, తెలంగాణ చౌరస్తా:

మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పాత బస్టాండ్ నుండి అంగడి బజార్ గుండా వేసే రోడ్డు విస్తరణపై ప్రజాభిప్రాయ మీటింగ్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, గ్రామస్తుల సమక్షంలో జరిగింది.ప్రజాభీష్టమే మా అభిమతం అన్నట్లుగా సాగిన ఈ కార్యక్రమంలో బాధితులు కొంత మంది రోడ్డు విస్తరణ 35 ఫీట్లు కాకుండా కుదించి వేస్తే కొంతవరకు మాకు జరిగే నష్టం తగ్గుతుంది అని తెలిపారు.బిజెపి నాయకులు,మాజీ సర్పంచ్ సి.వెంకటయ్య మాట్లాడుతూ ,గతంలో ఆయన సర్పంచ్ గా ఉన్న సమయంలో ప్రతిపాదించిన పోలీస్ స్టేషన్ నుండి కాపు గేరికి ఉన్న రోడ్డును విస్తరిస్తే ప్రత్యామ్నాయంగా నష్టం తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.అలాగే PACS చైర్మన్ గూళ్ళ నర్సింహ మాట్లాడుతూ,ఇది మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే సువర్ణావకాశం కావున అందరికీ న్యాయం జరిగేలా చూస్తాము కానీ అభివృద్ధికి సహకరించండి అని కోరారు. ఎవరైనా ఇల్లు కోల్పోయి కట్టించుకునే పరిస్థితులలో లేకపోయినా వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.తమ ఇళ్ళ స్థలాలు మరియు దుకాణాలు కోల్పోయే బాధితులు తమ అభిప్రాయాన్ని ఒక కమిటీగా ఏర్పడి రోడ్డు విస్తరణ ఎంత వరకు ఆమోదయోగ్యంగా ఉంటుందో వ్రాత పూర్వకంగా అందజేయాలని కమిషనర్ కోరారు.ఆ నివేదికను పై అధికారులకు పంపించి,అవసరం అయితే సీఎం సోదరుడు,కొడంగల్ ఇంఛార్జి తిరుపతిరెడ్డి గారిని కలిసి మీ వినతి అందజేసి,బాధితులకు న్యాయం చేకూరేలా ప్రయత్నిస్తాను అని కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.